జై శ్రీమన్నారాయణ !

శ్రీమతే నారాయణాయ నమ:



శ్రీమతే రామానుజాయ నమ:









శ్రీమత్పరమహంస పరివ్రాజకులు

శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన్న జీయర్ స్వామి వారి మంగళాశాసనములతో

శ్రీశ్రీశ్రీ త్రిదండి దేవనాథ రామానుజ జీయరు స్వామి వారి పుష్కర చాతుర్మాస్య పురస్సరముగా

జప, తర్పణ, అర్చన, తదీయారాధనాత్మకముగా

# చతుర్వేద హవనము, శ్రీమదష్టాక్షరీ మహామంత్ర కోటి హవన క్రతువు

**తేది 24-07-2024 నుండి తేది 15-9-2024 వరకు**

వేదిక : శ్రీ అష్టాక్షరీ క్షేత్రం, బదరీనాథ్, ఉత్తరాఖండ్.



రండి...! పాల్గొనండి...! తరించండి...!

మాధవ సేవగా - సర్వప్రాణి సేవ

జై శ్రీమన్నారాయణ !

శ్రీమతే నారాయణాయ నమ: శ్రీమతే రామానుజాయ నమ:

భగవద్ బంధువులారా !!

## కర్కటే హస్తనక్షత్రే బదరీనిలయోద్భవమ్ ।
## అష్టాక్షర ప్రదాతారం నారాయణమహం భజే ॥

అపౌరుషేయమైన వేదమే అఖిలధర్మాలకు మూలం. ఆ వేదాలకు ప్రణవమే ఆలవాలం. ఆ ప్రణవానికి ప్రాణమైన అక్షర త్రయానికి అర్థ వివరణమే అష్టాక్షరీ మంత్రం. అదే నారాయణ మంత్రం.

శ్రీమన్నారాయణుడే నర-నారాయణులుగా తానే ఆచార్యుడై, తానే శిష్యుడై జగతికి బోధించిన మంత్ర రాజమిది. అచంచల తపస్సుతో నేటికీ బదరికా క్షేత్రంలో నరనారాయణులు పర్వత స్వరూపులై అనవరతం ఈ మంత్రాన్ని జపిస్తున్నారు. ఆ మంత్ర జప ఫలాన్ని జగత్తుకు ధార పోస్తున్నారు.

సర్వ దు:ఖ హర:శ్రీమాన్ సర్వ కామ ఫలప్రద: ।
సర్వ దేవాత్మకో మంత్ర: తతో మోక్ష ప్రద:నృణామ్ ॥

సర్వారిష్టములను తొలగించి, సకలాభీష్టములను ప్రసాదించే శ్రీకరమైన మంత్రమిది. సకల దేవతలకూ సదా జప్యమైనది. జపించువారికి మోక్షమును ప్రసాదించే మహా మంత్రము.... అని వృద్ధ హారీతస్మృతిబోధిస్తోంది.

ఈ లోకంలో సకలైశ్వర్యములను పొందాలన్నా పై లోకములైన స్వర్గాది సకల భోగములను పొందాలన్నా ఆత్మజ్ఞానంతో ఆనందించాలన్నా పరమాత్మ జ్ఞానంతో నిశ్రేయస సిద్ధిని పొందాలన్నా

"మంత్రోయం సాధయిష్యతి" ఈ మంత్రమే సాధనము.

అందుకే 1954 సం॥లో సత్యసంకల్పులు, అతిమానుషస్వరూపులైన శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ పెద్ద జీయర్ స్వామి వారు, ఈ బదరీ ధామములో 41 రోజుల పాటు మండల దీక్షతో శ్రీ అష్టాక్షరీ మంత్ర కోటి హవన మహా క్రతువును నిర్వహించి, పరమ నిష్ఠాగరిష్ఠులై పది కోట్లమార్లు పురశ్చరణగావించి, తత్ఫలితాన్ని ప్రపన్న జన సమృద్ధికై ప్రసాదించారు. ఆనాటి ఆ క్రతువుయొక్క సాఫల్య సాకారమే... బదరీనాథ్‌లోని మన అష్టాక్షరీ క్షేత్రము. నాటి నుండి నేటికీ ఆ క్షేత్రము ఆ మంత్రానుష్ఠానమునకై విచ్చేసే మహనీయులకు, ఆ మంత్రాధిదైవాన్ని సేవించాలని విచ్చేసే భాగవతోత్తములకు ఆశ్రయమై, ఆదరంగా ఆతిథ్యాన్నిచ్చే ఆశ్రమమై, సర్వజన సమారాధనంగా అలరారుతోంది.

అస్మదాచార్యులు, లోక హితైషిణీ అయిన శ్రీవైష్ణవ సంప్రదాయశ్రీని దిగంత వ్యాప్తం చేస్తున్న జగదాచార్యులు అయిన శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన్న జీయర్ స్వామి వారు కూడా రెండు మార్లు 1976-2009 లోనూ ఈ క్షేత్రంలోనే శ్రీ అష్టాక్షరీమంత్ర కోటి హవన మహాక్రతువులను నిర్వహించి, తత్ సిద్ధితో శ్రీ సంప్రదాయ సమృద్ధిని కలిగిస్తూ అనుగ్రహిస్తున్నారు.

శ్రీమతే నారాయణాయ నమ:  జై శ్రీమన్నారాయణ !  శ్రీమతే రామానుజాయ నమ:

మళ్ళీ 15 సం॥ల తరువాత మన పరమాచార్యులైన శ్రీ పెద్దజీయర్ స్వామి వారి దివ్యానుగ్రహంతో, అస్మదాచార్యులైన శ్రీ చిన్నజీయర్ స్వామివారి మంగళాశాసనముల బలంతో శ్రీశ్రీశ్రీ దేవనాథ రామానుజ జీయర్ స్వామివారు, తమ పుష్కర చాతుర్మాస్య వ్రతముగా చతుర్వేద సహిత శ్రీ అష్టాక్షరీ మహామంత్ర కోటి హవన క్రతువును సంకల్పించారు.

ఈ క్రతువు కేవలం శ్రీ స్వామివారి తపోనుష్ఠానాలకు నెలవుగా మాత్రమే కాకుండా ఆచార్య సమాశ్రితులై, అష్టాక్షరీ మంత్రమును పొందినవారందరూ జపానుష్ఠానంతో ఈ క్రతువులో భాగస్వాములై తరించడం కోసం మంత్రసేతువును నిర్మిస్తున్నారు.

ఆచార్య ముఖత: ఈ మంత్రాన్ని పొందిన యావత్ ప్రపంచంలోని వారందరూ తమ తమ ప్రాంతములలోనే ఉండి ఈ క్రతువులో జపించుకునే విధముగా ఈ సేతువును సంకల్పించారు.

భారతదేశంలోని వారందరికీ ప్రతినిత్యం ఉదయం గం॥ 7-30 ని॥లకు లైవ్ ద్వారా మరియు విదేశములలోని వారు వారి కాలమానం ప్రకారం ఉదయం॥ 7-30 ని॥లకు జప సంకల్పం లో లైవ్ లో పాల్గొనవచ్చును.

ఈ మంత్ర సేతువు ద్వారా క్రతువులో జపించదలచిన వారందరూ ఆ సమయాలకు నిష్ఠగా శుచిస్నాతులై పాల్గొనవచ్చును.

యత్రాష్టాక్షర సంసిద్ధో మహాభాగో మహీయతే ।
నతత్ర సంఞ్చరిష్యన్తి వ్యాధి దుర్భిక్ష తస్కరా: ॥

ఎక్కడైతే ఈ మంత్రము భక్తి, శ్రద్ధలతో జపించే వ్యక్తి ఒక్కడైనా ఉంటాడో అక్కడ వ్యాధులు కానీ, దుర్భిక్షములు కానీ, దొంగతనము కానీ ఉండదు. అందుకే లోకమంతా బాగుండాలని సంకల్పిస్తూ మనం కూడా ఈ మంత్ర సేతువులో పాల్గొందాం.

ఈ మంత్ర సేతువులో పాల్గొనువారు తప్పక ఈ దీక్షకు ప్రధానాంశం హోమ-తర్పణ-అర్చన-తదీయారాధనముల నిమిత్తమై వారి వారి దేశమునకు చెందినట్లుగా ప్రతినిత్యం జపము పూర్తి కాగానే 11 (రూ॥లను / డాలర్లను / దీనారములు మొ॥నవి) తమ తమ ఇంటిలో దైవసన్నిధిలో ఉంచి 54 రోజుల పాటు సాగే ఈ అర్ధాష్టోత్తరశతాహ్నిక దీక్ష క్రతువు పూర్తికాగానే ఈ క్రింది బ్యాంక్ అకౌంట్స్ లకు పంపగలరు.

**FOR INDIAN**

| | |
|---|---|
| Account Name | : ASTHAKSHARI KSHETRAM BADARINATH |
| Account Number | : 11290521144 |
| Account Type | : Savings A/c |
| Bank Name | : State Bank of India |
| Bank Address | : Joshimath |
| IFSC Code | : SBIN0006170 |

Scan & Pay Using PhonePe App

******0256

**FOR ABROAD**

| | |
|---|---|
| Account Name | : JEEYAR EDUCATIONAL TRUST |
| Account Number | : 40109028448 |
| Account Type | : FCRA Savings A/c |
| Bank Name | : State Bank of India |
| Bank Address | : New Delhi Main Branch (NDMB) FCRA Cell, 1st Floor, 11, Sansad Marg, New Delhi – 110001 |
| Branch Code | : 00691 |
| IFSC Code | : SBIN0000691 |
| SWIFT Code | : SBININBB104 |
| Bank Email | : fcra.00691@sbi.co.in |
| Telephone | : 011 – 23374392, 23374390, 23374143, 23374213 |

ఈ ద్రవ్యము అక్కడి భక్తుల సేవలకై, నిర్మాణాదులకు వినియోగ పడుతుంది.

ఈ మంత్ర సేతువు అయినా, ద్రవ్య హేతువు అయినా మన జపసిద్ధి, ధర్మ సమృద్ధికై అని గ్రహించవలసి యున్నది. .

మంత్ర సేతువులో పాల్గొనదలచినవారు chinnajeeyar.org | vtsbharath.org వెబ్‌సైట్‌లో రిజిస్ట్రేషన్ ఫామ్ ద్వారా మీ వివరాలను నమోదు చేసుకోగలరు.

శ్రీమతే నారాయణాయ నమః

జై శ్రీమన్నారాయణ !

శ్రీమతే రామానుజాయ నమః




# నిత్య కార్యక్రమములు

**( 24-7-2024 రోజు నుండి 15-9-2024 వరకు )**

| | | |
|---|---|---|
| ప్రతినిత్యం | ఉ॥గం॥ 07-00 లకు | యాగశాలలో ఆరాధన ఆరంభము, సేవాకాలము. |
| | ఉ॥ గం॥ 07-30 ని॥లకు | లైవ్ ద్వారా అష్టాక్షరీ జప సంకల్పము |
| | మ॥ గం॥ 12-30 ని॥లకు | నిత్య పూర్ణాహుతి, తదీయారాధన. |
| | సా॥ గం॥ 06-00 లకు | శ్రీ విష్ణుసహస్రనామ స్తోత్రము సామూహిక పారాయణము |
| | సా॥ గం॥ 06-30 ని॥లకు | యాగశాలలో హవన కార్యక్రమము ఆరంభము |
| | రా॥ గం॥ 07-30 ని॥లకు | లైవ్ ద్వారా విదేశాలలో ఉండే వారికి అష్టాక్షరీజప సంకల్పము. |
| | రా॥ గం॥ 08-00 లకు | నిత్య పూర్ణాహుతి, తదీయారాధన. |

# విశేష కార్యక్రమములు

| | |
|---|---|
| **21-7-2024** | రోజున గురుపూర్ణిమ కార్యక్రమము<br>శ్రీశ్రీశ్రీ దేవనాథరామానుజ జీయర్ స్వామి వారి చాతుర్మాస్య దీక్షారంభము. |
| **23-7-2024** | సా॥గం॥ 5-30 ని॥లకు అంకురార్పణ. |
| **24-7-2024** | ఉ॥ గం॥ 10-10 ని॥లకు అగ్ని ప్రతిష్ఠ, యాగ ప్రారంభము |
| **13-9-2024** | సా॥ శ్రీశ్రీశ్రీ చిన్నజీయర్ స్వామి వారు బదరీ అష్టాక్షరీ క్షేత్రానికి వేంచేస్తారు. |
| **14-9-2024** | ఉ॥ తీర్థ గోష్ఠి అనంతరం సమాశ్రయణాలు కృప చేస్తారు. |
| **15-9-2024** | శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న శ్రీమన్నారాయణ రామానుజ జీయర్‌స్వామి వారి ప్రత్యక్ష పర్యవేక్షణలో<br>మహా పూర్ణాహుతి, శాంతి కళ్యాణం, నూతన భవన శంకుస్థాపన. |

## కైంకర్య వివరములు

| | |
|---|---|
| 54 రోజులు పూర్తియాగ యాజమాన్యం | రూ॥ 1,00,000 |
| 27 రోజుల యాజమాన్యం | రూ॥ 50,000 |
| 14 రోజుల యాజమాన్యం | రూ॥ 25,000 |
| 7 రోజుల యాజమాన్యం | రూ॥ 11,000 |
| 1 రోజు యాజమాన్యం | రూ॥ 3,000 |

## తదీయారాధన

11 మందికి 1రోజుకు రూ॥ 1100

108 మందికి 1రోజుకు రూ॥ 11,000

## అర్చన

| | |
|---|---|
| 1 రోజు | రూ॥ 100 |
| 54 రోజులకు | రూ॥ 5,000 |

## బదరీ అష్టాక్షరీ క్షేత్రీయ అన్నదాన శాఖా సంఘము

వివరాలకు : 6300668576, 9281079473, 8341435634, 9246165503

మీ సమర్పణ వివరాలను మొదటి రెండు నంబర్లకు వాట్సప్ ద్వారా తెలియజేయగలరు.